## భారీ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల. అక్టోబర్ 03 (ఆంధ్రప్రభ):**మండలం మారంపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేకంగా నెలకొల్పిన కనకదుర్గ అమ్మవారి దసర ఉత్సవాలలో భాగంగా, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముందుగా అమ్మవారిని దర్శించుకుని,అనంతరం.జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, అలగే ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎ యం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మారాజు ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ,గ్రామ.పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు , గ్రామపార్టీ నాయకులు,నాదెళ్ల వేణు , నల్లజర్ల మండల తెలుగుయువత అధ్యక్షులు బెతిన అనిల్ , బీసీ సెల్ అధ్యక్షులు సింహా, ద్వారక తిరుమల మండల ఐ టిడిపి అధ్యక్షులు ఏపూరికిషోర్ , మోగతడకల ఓం ప్రకాష్, పాతూరీ సహృదయ,స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## ఆటోడ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

**తణుకు, అక్టోబర్ 3(ఆంధ్రప్రభ):** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇచ్చిన హామీలు కాకుండా ఇవ్వని హామీలను సైతం అమలు చేయడం శుభపరిణామం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునే క్రమంలో వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రవేశ పెట్టిన పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ఆటో, మ్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అభినందనలు తెలిపారు. ఈపథకం ద్వారా ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ మేరకు తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో నిర్వహించనున్న అవగాహన సదస్సులను విజయవంతం చేయాలన్నారు. అత్తిలి మండలంలో 317, ఇరగవరం మండలంలో 401, తణుకు మండలంలో 254, తణుకు పట్టణంలో 343 మొత్తం 1315 మందికి లబ్ధి చేకూరుతున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు.



తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

## ద్దువ్వ దానేశ్వరి అమ్మవారి ట్రస్టు బోర్డు చైర్మన్‌గా రామకృష్ణ

**తణుకు, అక్టోబర్ 3(ఆంధ్రప్రభ):** తణుకు మండలం దువ్వ దానేశ్వరి అమ్మవారి పాలక మండలి నూతన ఛైర్మన్‌గా గ్రామానికి చెందిన పత్తి రామకృష్ణ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ ???మాట్లాడుతూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ సహకారంతో ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఆలయ పునర్నిర్మాణం ఎమ్మెల్యే రాధాకృష్ణ సహకారంతో త్వరలోనే పూర్తి చేసి అమ్మవారి విగ్రహాన్ని పునఃప్రతిష్ట చేస్తామని రామకృష్ణ చెప్పారు.



పత్తిరామకృ ష్ణ

## మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ద్వారకాతిరుమల, అక్టోబర్ 03 (ఆంధ్రప్రభ):**జీఎస్టీ, మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిఆర్డీఎ పిడి ఆర్.విజయరాజు సూచించారు. ద్వారకాతిరుమల వెలుగు కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ పథకాల అమలు, అధికారులు పని తీరుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. గ్రామ, మండల సమాఖ్య సమావేశాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం అరవిందమ్మ, సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి



### సిఐటియు డిమాండ్

**పెనుగొండ అక్టోబర్ 3 ఆంధ్రప్రభ:** పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పారిశుద్ధ్య కార్మికులు, సూపర్వైజర్లు గత ఐదు నెలలుగా బకాయి వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా, కార్మికులకు వారి పారిశుద్ధ్య పనులకు సంబంధం లేని అదనపు పనులు (రోగులకు సెలైన్లు పెట్టడం, డ్రెస్సింగ్ చేయడం, కుట్లు వేయడం మరియు నర్సుల టిఫిన్లు తెచ్చే పనులు) అప్పగించడం వల్ల పని భారం మరింత పెరిగింది. కొత్త, పాత ఆసుపత్రుల్లో మొత్తం 45 పడకలు ఉన్నప్పటికీ, 15 నుండి 16 మంది సిబ్బంది చేయవలసిన పనులను కేవలం 8 మంది మాత్రమే నిర్వహిస్తున్నారు. ఈ సమస్యలపై శుక్రవారం సిహెచ్సి సూపరింటెండెంట్ కె. రాంబాబు కు కార్మికులు సమ్మె నోటీసు విడుదల చేశారు. ఈ సందర్భంగా, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) నాయకులు సమస్యలు తక్షణం పరిష్కరించమని సూచించారు. మరోవైపు, 14 రోజుల్లోపు (అక్టోబర్ 03, 2025 నుండి అక్టోబర్ 17, 2025 వరకు) సమస్యలు పరిష్కారం కాకపోతే, కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా పాల్గొన్నారు.

### 'మన డబ్బులు-మన లెక్కలు'

## ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ద్వారకాతిరుమల, అక్టోబర్ 03 (ఆంధ్రప్రభ):**జీఎస్టీ, మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిఆర్డీఎ పిడి ఆర్.విజయరాజు సూచించారు. ద్వారకాతిరుమల వెలుగు కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ పథకాల అమలు, అధికారులు పని తీరుపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. గ్రామ, మండల సమాఖ్య సమావేశాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం అరవిందమ్మ, సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, **JALLI NAGA VENI** (Old name). W/o JALLI ADINARAYANA, R/o D.No. 1-179, Kotta Pet L.B.Cherla Village, Narsapur Mandal, West Godavari District, A.P. I have changed my name as **JALLI NAGAMANI** (New Name) W/o JALLI ADINARAYANA. Here after my name is known as **JALLI NAGAMANI**(New Name)

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516839 | పెనుగొండ శ్రావణి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**రికవరీ ఆఫీసర్ -I/II వారి కార్యాలయం**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ హైదరాబాద్ (DRT-1)**
3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001

ఫారం నెం.14
(రెగ్యులేషన్ 33(2) చూడుము)
Regd. A/D, Dasti చే విఫలమైనందున ఈ ప్రచురణ ద్వారా ప్రకటన

**డిమాండ్ నోటీసు**

రికవరీ ఆఫ్ డెట్స్ & బ్యాంక్రప్టసీ యాక్ట్, 1993లోని సెక్షన్‌లు 25 నుండి 28 మరియు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్ 2 క్రింద నోటీసు

ఆర్‌సి/176/2025 17.09.2025

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**వర్సెస్**
**శ్రీ మోహన కృష్ణ ట్రేడర్స్ గాదిరాజు**

దిగువ వారికి,

**(CD 1)** శ్రీ మోహన కృష్ణ ట్రేడర్స్ గాదిరాజు శ్రీనివాస రాజు పుల్లం రాజు భాగస్వామ్య సంస్థ, ప్రతినిధిగా భాగస్వాములు గాదిరాజు శ్రీనివాస రాజు మరియు ములి గంగి రెడ్డి, ఆఫీస్: డి.నెం. 16-3-2-3, ప్లాట్ నెం. 952, వసంత నగర్, కెపిహెచ్‌బి హైదరాబాద్ టిఎస్- 500085, హైదరాబాద్, తెలంగాణ.

**(CD 2) గాదిరాజు శ్రీనివాస రాజు తండ్రి పుల్లం రాజు,** వయస్సు: 56 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, పురుషుడు, నివాసం: డి.నెం. 2-38/2, రాజుల స్ట్రీట్, ఎయిర్‌టెల్ టవర్ దగ్గర, పాలకోడేరు, మొగల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 534 209.

**(CD 3) ములి గంగి రెడ్డి తండ్రి గంగి రెడ్డి,** వయస్సు: 43 సంవత్సరాల, వృత్తి: బిజినెస్, పురుషుడు, నివాసం: ఎంఐజి-819, కెపిహెచ్‌బి ఫేజ్ -3, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 072.

**OA/175/2024** ప్రకారం **డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్, హైదరాబాద్ (డిఆర్‌టి-1)** యొక్క ప్రిసైడింగ్ ఆఫీసర్ ద్వారా జారీచేసిన ఉత్తర్వులు అనుసరిస్తూ రికవరీ సర్టిఫికేట్ ప్రకారం **రూ. 5,36,46,182/- (రూపాయలు ఐదు కోట్ల ముప్పై అరు లక్షల నలభై అరు వేల నూట ఎనభై రెండు మాత్రమే) 03.05.2024** నుండి చెల్లింపు వరకు పెండెంటలైట్ మరియు భవిష్యత్తు వడ్డీతో పాటు సాలుకు **19.25%** సాధారణ వడ్డీ మరియు **రూ. 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే)** ఖర్చులు మీకు వ్యతిరేకంగా చెల్లించవలిసి ఉన్నది (సంయుక్తంగా మరియు విడిగా/పూర్తిగా/పరిమితంగా).

2) కావున ఈ నోటీసు స్వీకరణ నుండి **15 రోజులలోగా** పైన తెలిపిన మొత్తమును చెల్లించవలసిందిగా ఆదేశిస్తూ, విఫలమైనచో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టూ బ్యాంక్స్ మరియు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 మరియు రూల్స్‌ను పరిశీలిస్తూ వసూలు చేయబడును.

3) కావున తదుపరి విచారణ తేదిలోగా మీ ఆస్తులపై పూర్తి వివరములతో ఒక అఫిడవిట్ దాఖలు చేస్తూ ప్రకటించవలసిందిగా మిమ్ముల్ని ఆదేశించడమైనది.

4) కావున తదుపరి ప్రొసీడింగ్స్ కొరకు **తేది: 29.10.2025న ఉ॥ 10.30గం॥లకు** ఈ క్రింది సంతకందారు సమక్షమునకు హాజరు కావలసిందిగా మిమ్ముల్ని కోరడమైనది.

5) పైన తెలిపిన మొత్తమునకు అదనముగా మీరు చెల్లించవలసిన మొత్తము:

ఎ) సర్టిఫికెట్/ అమలుచేయు ప్రొసీడింగ్స్ యొక్క ఈ నోటీసు తరువాత వెంటనే ప్రారంభమగు కాలమునకు వడ్డీ చెల్లించవలెను.

బి) బకాయి మొత్తము వసూలు చేసుకొనుటకు అన్ని ఇతర ప్రొసీడింగ్స్ చేపట్టుటకు మరియు ఇతర ప్రాసెస్‌లు, వారెంట్లు మరియు ఈ నోటీసు సేవలకు సంబంధించి అన్ని ఛార్జీలు, ధరలు మరియు వ్యయములతో చెల్లించవలెను.

**తేది: 17.09.2025న** నాచే సంతకం చేసి మరియు ట్రిబ్యునల్ సీలు వేసి జారీచేయడమైనది.

PP

రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (DRT-1)

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

Gr. & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A No. 906 /2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**Between**

**State Bank of India, Stressed Assets Recovery Branch, Siri Puram junction, Balaji Nagar, Administrative Unit, Visakhapatnam, Rep. by its Chief Manager ... Applicant**

**And**

**Sri Chalamalasetti Satish Kumar. ... Defendants**

**To,**

**Sri Chalamalasetti Satish Kumar,** S/o Narayana Rao, H.No. 12-41, Southern Street, Nehru Nagar, BIT-1, Eluru, Andhra Pradesh-531001.
**....Defendants**

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA/ 906/2025** was listed before Hon'ble Presiding Officer/Registraron **04-11-2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.76,98,999.56/-** (Application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under: -

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

v). you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer/Registrar **on 04-11-2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date:- 03-10-2025**

**Sd/- Signature of the Officer,**
**Authorized to issue summons**